# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 24-04-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సమావేశమైన క్యాబినెట్ వ్యవహారాల భద్రతా కమిటీ.. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత వంటి పలు కీలక నిర్ణయాలను తీసుకుంది.**
2. **పహల్గామ్ ఉగ్రదాడి కారకులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు.**
3. **దేశ సుస్థిరత, సమగ్రతను అస్థిరపరిచే చర్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.**
4. **మహిళలకు ఆర్థిక సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.**
5. **పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు ఖరీఫ్ నాటికి నీరు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.**

=========================

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిపై ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ – సీసీఎస్ నిన్న సాయంత్రం సమావేశమయ్యింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తదితరులు పాల్గొన్నారు. భద్రతపై కేబినెట్ కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆ వివరాలను పాత్రికేయులకు వెల్లడించారు. భారత్, పాకిస్తాన్ మధ్య ఉన్న 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేస్తున్నామని విక్రమ్ మిస్రీ తెలియజేస్తూ,

వాయిస్ ..43 సెకన్లు

-------------------------

పహల్గామ్ ఉగ్రదాడి కారకులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హెచ్చరించారు. డిల్లీలో నిన్న జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్న వారిని వదిలే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈ దాడిలో అమాయక పౌరులు

ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలన్నదే భారత విధానమని రాజ్ నాథ్ సింగ్ పేర్కొంటూ,

వాయిస్..26 సెకన్లు

---------------------------

దేశ సుస్థిరత, సమగ్రతను అస్థిరపరిచే చర్యలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన విశాఖ వాసి చంద్రమౌళి మృతదేహాన్ని నిన్న రాత్రి అధికారులు విశాఖపట్నం విమానాశ్రయానికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి అక్కడికి చేరుకొని ఆయనకు నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ,

వాయిస్ ..33 సెకన్లు

ఇది ఇలా ఉండగా పుల్గాంలో ఉగ్రవాదుల దాడికి సంఘీభావం తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో నిన్న రాత్రి కొవ్వొత్తుల ర్యాలీలను నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం అనంతపురం జిల్లాలో నిర్వహించిన ర్యాలీలలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

---------------------------

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నాం. దేశ వ్యాప్తంగా ఉన్న పంచాయితీలకు సాధికారత కల్పించే లక్ష్యంతో ప్రతీ ఏటా ఏప్రిల్ 24వ తేదీన జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. రాజకీయ అధికారాన్ని వికేంద్రీకరించి క్షేత్రస్థాయిలో అభివృద్ధి సాధించే దిశగా పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని "మొత్తం ప్రభుత్వ విధానం" ఇతివృత్తంతో ఒక ప్రధాన జాతీయ కార్యక్రమంగా జరుపుకుంటున్నారు.

---------------------------

మరో వైపు బీహార్‌లోని మధుబనిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు పర్యటిస్తారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. 13,480 కోట్ల రూపాయలతో చేపట్టిన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభించి , శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేస్తారు . ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కాగా గుంటూరు జిల్లా మంగళగిరిలో నిర్వహించే జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఈరోజు పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆయన ఆయా రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి పురస్కారాలు ప్రదానం చేయనున్నారు.

---------------------------

మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని స్త్రీ , శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో మంత్రి నిన్న పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే

కొత్తగూడ మండలంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

వాయిస్..30 సెకన్లు

---------------------------

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు ఖరీఫ్ నాటికి నీరు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కాకినాడ జిల్లా తొండంగి మండలం బెండపూడి, శంఖవరం మండలం అన్నవరం వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాల్వ, ఆక్విడెక్ట్ నిర్మాణ పనులను మంత్రి నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

వాయిస్ .. 36 సెకన్లు

---------------------------

తెలంగాణ ఇంటర్ బోర్డు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. వచ్చే నెల 22 నుంచి 29వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలకు రుసుము చెల్లించేందుకు ఈనెల 30వ తేదీ తుది గడువు అని పేర్కొన్నారు.

---------------------------

నేరాలకు పాల్పడే వారిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలు హత్యకు గురైన వీరయ్య చౌదరి భౌతిక కాయానికి ముఖ్యమంత్రి నిన్న నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఈ ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతోందని ఇందు కోసం, 12 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హత్య నేరాలకు పాల్పడిన వారిని శిక్షిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

=====================